


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 346 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 16 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :346 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 16 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

80 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

### సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం





- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపు
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ
- వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం



## లోక్ భవన్‌లో గవర్నర్ 'ఎట్ హోం'..

### సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో 'ఎట్ హోం'
- గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో తేనీటి విందు
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- పాల్గొన్న మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు
- గవర్నర్, ముఖ్యమంత్రి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు



వివరాలు 2లో..




## సప్తధార.. సంకల్పం

### ..ఇదే అభివృద్ధికి దిక్సూచి

### జెన్‌జీకి అధిక ప్రాధాన్యం

ప్రధాని మోదీ సరికొత్త నినాదం

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- యావత్ ప్రపంచం ముందు మనకున్న సవాల్ ఇదే
- 140 కోట్ల మంది పౌరుల కృషి, ప్రయత్నంతో లక్ష్యాన్ని చేరుతాం.
- భారత్ ధైర్యానికి నిదర్శనంగా నిలవాలి
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం హైలైట్స్

వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనకు ఏడు రంగాలే అభివృద్ధికి సప్తధారలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'సప్తధార శక్తి' పేరుతో ఉత్పాదకత నుంచి వ్యవసాయం, సాంకేతికత నుంచి రక్షణ, గ్రీన్ ఎనర్జీ నుంచి సాంస్కృతిక ప్రభావం వరకు ఏడు కీలక రంగాలపై దేశ భవిష్యత్ నిర్మాణాన్ని కేంద్రీకరిస్తున్నట్లు వెల్లడించారు. యువశక్తినే ఈ మార్పునకు ప్రధాన చోదకశక్తిగా పేర్కొంటూ.. 2047 నాటికి భారతన్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..


ఉత్పాదక రంగం వ్యవసాయ, ఆహార భద్రత సాంకేతికత, ఆవిష్కరణలు ఇన్ఫ్రాస్ట్రక్టర్, కనెక్టివిటీ శక్తి రక్షణ శక్తి గ్రీన్ ఎనర్జీ కల్చర్ ఇన్ఫ్లూయిన్స్, సాఫ్ట్ పవర్

ఈ ఏడు రంగాలు కలిసికట్టుగా పని చేసినప్పుడే 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారం అవుతుంది..

-వరేంద్ర మోదీ, భారత ప్రధాని







మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి క్రెడిట్ తీసుకోండి

-విపక్షాలకు ప్రధాని మోదీ పిలుపు

### వికసిత్ భారత్..

2047 లక్ష్యంగా దూసుకెళ్తున్న దేశం

- యువతే... భారత్ బలం
- ఏడాదిలో కోటి మందికి ఏఐ శిక్షణ
- ప్రపంచ ఏఐ నాయకత్వం దిశగా భారత్
- 12 ఏళ్లలో ఆర్థిక శక్తిగా ఎదిగాం
- 2.5 లక్షలకు పైగా స్టార్టప్లు
- నక్సలిజంపై ఉక్కుపాదం




### వందేమాతరం గానంతో.. పులకించిన ఎర్రకోట

ముువ్వన్నెల జెండాతో ఉప్పొంగిన దేశభక్తి

- 13వసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మోదీ
- ఆకాశం నుంచి పూలవాన.. స్వదేశీ ఫిరంగుల మోత
- కెప్టెన్ సోనియా చౌహాన్ నేతృత్వంలో త్రివిధ దళాల వందనం
- జ్ఞానపథంలో 2500 మంది కెడెట్ల అద్భుత ప్రదర్శన
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి



- విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- కులమతాలకు అతీతంగా స్వర్ణాంధ్ర సాధన కోసం పనిచేద్దామని పిలుపు

పెన్ పవర్ డెస్క్:కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

- మిగతా 2లో

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య
- వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ

బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

- మిగతా 2లో





## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు..

### హర్మ్యూజ్ జలసంధి ఇరాన్‌దే: ట్రంప్ ప్రకటనపై ఇరాన్ కౌంటర్

- హర్మ్యూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానన్న ట్రంప్
- ట్రంప్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్ మంత్రి కాజెమ్ గరీబాబాడీ
- హర్మ్యూజ్ పై పూర్తి నియంత్రణ తమ చేతుల్లోనే ఉంటుందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మాటల యుద్ధం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌తో జరుగుతున్న పోరులో విజయం సాధించిన అనంతరం హర్మ్యూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

- మిగతా 2లో

## అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే



పెన్ పవర్ డెస్క్:కాక్రోచ్ జనతా పార్టీ అధి కారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా శనివారం ఉదయం కొద్దిసేపు నిలిచిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమ గొంతును అణచివేసే ప్రయత్నం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఉదయం 6.16 గంటలకు ఖాతా తొలగించారని ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు.

- మిగతా 2లో

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

### ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

- ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో నిర్మలా సీతారామన్ సమావేశం
- ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన
- మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల



- మిగతా 2లో

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

### ఐదుగురు సైనికులు గల్లంతు

- అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు వేర్వేరు విపత్తు ఘటనలు
- కొండచరియలు విరిగిపడి నలుగురు కూలీలు మృతి చెందినట్లు అనుమానం
- ఆకస్మిక వరదలో ఐదుగురు ఆర్మీ జవాన్లు గల్లంతు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం



- మిగతా 2లో

# ఎడిటర్ వ్యూ

## వత్తిడిలో సేనాని పవన్ పై పెరుగుతున్న భారం!

జనసేన పార్టీలో అంతా తానే అయి పవన్ కల్యాణ్ చూసుకోవాల్సి వస్తోంది. ఇది ఆయనకు శారీరకంగా, మానసికంగా వత్తిడికి గురి చేస్తుంది. పార్టీని గాడిలో పెట్టే మరో కీలక నేత లేకపోవడం జనసేనకు మైనస్ గా చెప్పాలి. జిల్లాల్లో, నియోజకవర్గాల్లో జనసేన నేతలు, కూటమి పార్టీలతో సయోధ్య లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. దీనికి ప్రధాన కారణం .. పవన్ కల్యాణ్ ఏ నిర్ణయమైనా తానే తీసుకోవాలని భావించడం వల్లనే. అది ఆయనకు మానసిక వత్తిడి తెస్తుందని చెబుతున్నారు. ఇందుకోసం ఒక కమిటీని నియమించి, వారి చేత జిల్లాల్లో నెలకొన్న విభేదాలను పరిష్కరించే బాధ్యతను అప్పగిస్తే చాలా వరకూ పవన్ కల్యాణ్ కు రిలీఫ్ గా ఉంటుందని ఆయన సన్నిహితులు అభిప్రాయపడుతున్నారు.

**ఏ ప్రాంతమయినా కావచ్చు...**

ఒంగోలు కావచ్చు.. నెల్లూరు కావచ్చు... మరో జిల్లా కావచ్చు.. జనసేన, టీడీపీ ల మధ్య, జనసేన నేతల మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఏదైనా ఆదిలోనే తుంచి వేస్తే ఎలాంటి రాజకీయ నష్టం జరగదు. కానీ చూసీ చూడనట్లు వ్యవహరించినా, ఒక ప్రకటన చేసి వదిలేసినా నేతల్లో పెద్దగా మార్పు రాదని చెబుతున్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలంటే ఒక కమిటీ జనసేనకు అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వివాదం ప్రారంభయిన వెంటనే నిజానిజాలను అక్కడకు వెళ్లి కమిటీ పరిశీలించి స్థానిక నేతలతో మాట్లాడి జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు నివేదిక ఇవ్వొచ్చు. కానీ ఆ పని గ్లాస్ పార్టీలో జరగడం లేదు. అంతా పవన్ కల్యాణ్ దగ్గరుండి, వివరాలను సేకరించి ఆదేశాలు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**రెండేళ్లలోనే ఇలా ఉంటే...**

రెండేళ్లలోనే ఇంతగా పరిస్థితులుంటే.. రానున్న కాలంలో మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అనేక కారణాలతో గొడవలు తారాస్థాయికి చేరుకునే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు. అలాగని అన్నీ పవన్ కల్యాణ్ దగ్గరుండి వాటిని పరిష్కరించాలంటే అది సాధ్యం కాదు. అందుకే కీలక, నమ్మకమైన నేతలతో ఒక కమిటీని నియమించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. నేరుగా పవన్ కల్యాణ్ ఎంట్రీ ఇచ్చి వివాదాలను పరిష్కరించాలని భావిస్తే మాత్రం అది అసాధ్యం.. ఆచరణ సాధ్యం కాదని జనసేన నేతలు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి సీనియర్ నేతలను కమిటీలో నియమించి వివాదాలు తలెత్తిన జిల్లాకు పంపితే కొంత వరకూ పవన్ కల్యాణ్ కూడా సానుకూలమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. లేకుంటే సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ పార్టీకి ఇబ్బందులు తెస్తారని మాత్రం చెప్పొచ్చు.

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

- మొదటి పేజీ తరువాయి

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. “ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి” అని ఆయన పునరుద్ఘాటించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం**

విద్యా వ్యవస్థలో తాము చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని గర్వంగా ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్లు, డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా చేశామని, పాఠ్యపుస్తకాలపై కానీ, పాఠశాలల వద్ద కానీ ఎక్కడా ముఖ్యమంత్రి లేదా తన ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు ఇచ్చామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు.

**మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం**

లక్షలాది మంది త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని లోకేశ్ అన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను ఎగురవేయడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. తన తాత, స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద ఉన్న జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం అరుదైన గౌరవమని తన వ్యక్తిగత ఆనందాన్ని పంచుకున్నారు. విజయవాడ నగరం విద్య, కళలకు నిజమైన రాజధాని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే

- మొదటి పేజీ తరువాయి

6.45 గంటలకు ఖాతాను పునరుద్ధరించినట్లు మరో పోస్టులో తెలిపారు. ఇలాంటి చర్యలకు తాము భయపడమని దీప్కే పేర్కొన్నారు. తమను అడ్డుకోవాలనుకునేవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించడానికి ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. “స్కూల్ ఠీక్ కరో“ ప్రారంభం దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ పార్టీ అధికారంలో ఉన్నా మారడం లేదని దీప్కే అన్నారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలోని తన సొంత గ్రామమైన సంతుక్ పింప్రీ నుంచి “స్కూల్ ఠీక్ కరో” (రాష్ట్రశీశీ్రీ ఎష్ట్రఅఎ ఖుతీశీ) ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు, సర్పంచ్‌లు సామాజిక తనిఖీలు చేసి నిలదీయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. భారీ ప్రచారాలకు ఖర్చు చేసే డబ్బును గ్రామీణ పాఠశాలలు, విద్యార్థుల కోసం వెచ్చిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం కోసం తాము బృందాలను ఏర్పాటు చేశామని, వారు గ్రామాలను సందర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా గ్రామీణ విద్యార్థులు పాఠశాలల్లో కనీస సౌకర్యాల కోసం ఇంకా ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదని దీప్కే పేర్కొన్నారు.

## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు..

- మొదటి పేజీ తరువాయి

ఈ వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ శాఖ అత్యంత ఘాటుగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా మండిపడిన ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కాజెమ్ గరీబాబాడీ, ఒక సోషల్ మీడియా ట్వీట్ ద్వారానో, యుద్ధనౌకలతో బెదిరించడం ద్వారానో లేదా ఎన్నికల ఉపన్యాసాలతోనో హర్మూజ్ జలసంధిని ఎవరూ ఆక్రమించలేరని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దేనని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్ విధించిన షరతులను అంగీకరించే వరకు జలసంధిని మూసివేయడం లేదా తెరవడం పూర్తిగా ఇరాన్ కమాండ్ నియంత్రణలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా జరిగే ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

# సప్తధార.. సంకల్పం

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు సాగుతోందని చెబుతూ, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక రోజున స్వాతంత్ర్య సమరయోధులకు, విప్లవకారులకు, మహాత్మా గాంధీకి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. “ఇదొక చారిత్రాత్మక దినం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోట ప్రాకారాల నుంచి ‘వందేమాతరం’ గీతం వినిపించడం ఇదే ప్రథమం. ఈ రోజు ప్రతి ఒక్కరి హృదయంలో వందేమాతరం ప్రతిధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో మువ్వన్నెల జెండా ఎగురుతోంది, ప్రతి మదిలోనూ త్రివర్ణ పతాకం నిలిచి ఉంది” అని అన్నారు.

దేశ ఆర్థిక ప్రగతిని వివరిస్తూ.. “ఒకప్పుడు మనల్ని ‘ఫ్రాజైల్ ఫైవ్’ (అతి బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు) దేశాల్లో ఒకటిగా లెక్కించేవారు. కానీ, కేవలం 12 ఏళ్లలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. గడిచిన 12 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్ పెద్ద కలలే కన్నది, కానీ ఆశించిన వేగంతో ప్రగతి సాధించలేకపోయాం. ఈ రోజు భారత్ అపూర్వమైన వేగం, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళతోంది. ఇప్పుడు 140 కోట్ల భారతీయుల సంకల్పాన్ని ఏ శక్తీ ఆపలేదు” అని మోదీ ఉద్ఘాటించారు. భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడుతూ.. “మన కలలు, సంకల్పాలు పెద్దవిగా ఉండాలి. అప్పుడే మన సామర్థ్యాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయి. భారత్ సరికొత్త శిఖరాలను అధిరోహించడానికి పెద్ద కలలు కంటోంది. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేలా నేను చూస్తాను. అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం మనల్ని కచ్చితంగా భిన్నంగా చూస్తుంది” అని ప్రధాని పేర్కొన్నారు.

ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని, వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు.

**‘సప్తధార’.. భారత్ అభివృద్ధికి మోదీ మాస్టర్‌ప్లాన్ ఇదే!**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన ఏడు రంగాలను ‘శక్తి సప్తధార’గా అభివర్ణించారు. దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడు శక్తులను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. తయారీ రంగం, రైతులు, సాంకేతికత, గతిశక్తి, రక్షణశక్తి, హరిత ఇంధనం, సాఫ్ట్ పవర్‌ను భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగితే దేశ వృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని చెప్పారు.

**1. తయారీ రంగం:** భారత్ భవిష్యత్ వృద్ధికి తయారీ రంగమే కీలకమని మోదీ అన్నారు. విడిభాగాలతో పాటు పూర్తి ఉత్పత్తులను దేశంలోనే తయారు చేయాలని సూచించారు. నాణ్యత, తక్కువ ఖర్చు, భారీ ఉత్పత్తితో ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్ కీలకంగా మారాలని పిలుపునిచ్చారు.

**2. రైతులు:** వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాలకు మరింత ఊతమివ్వాలని ప్రధాని చెప్పారు. భారత రైతులకు ప్రపంచ మార్కెట్లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఎగుమతులను పెంచాలని సూచించారు. చిరుధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలను ప్రపంచ బ్రాండ్లుగా మార్చాలని అన్నారు.

**3. సాంకేతికత:** కొత్త సాంకేతికతలు, డేటా సెంటర్లు, రోబోటిక్స్‌లో భారత్ ప్రపంచ కేంద్రంగా ఎదగాలని మోదీ ఆకాంక్షించారు. యూపీఐతో భారత సామర్థ్యం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. దేశంలో తయారైన 6జీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు.

**4. గతిశక్తి:** దేశంలో రవాణా, అనుసంధాన వ్యవస్థలను మరింత వేగవంతం చేయాలని మోదీ అన్నారు. కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మెరుగైన మౌలిక వసతులతో వ్యాపారాలకు మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.

**5. రక్షణశక్తి:** రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశంలోనే రక్షణ పరికరాల తయారీని పెంచాలని సూచించారు. డ్రోన్లు, డ్రోన్ నిరోధక సాంకేతికతలపై పెట్టుబడులు పెంచాలని అన్నారు.

**6. హరిత ఇంధనం:** హరిత ఇంధన రంగాన్ని భారత్ అభివృద్ధికి కీలక శక్తిగా మోదీ పేర్కొన్నారు. ఈ రంగంలో కొత్త ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలని సూచించారు. భవిష్యత్ ఇంధన అవసరాలను తీర్చేందుకు హరిత ఇంధనంపై దృష్టి పెట్టాలని అన్నారు.

**7. సాఫ్ట్ పవర్:** యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్ భారత్ సాఫ్ట్ పవర్‌ను పెంచుతాయని మోదీ చెప్పారు. సృజనాత్మక రంగాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. పర్యాటక రంగంలోనూ భారత్‌కు ఉన్న అవకాశాలను మరింతగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**నక్సలిజం అంతమైంది.. కానీ ‘దిమాగీ నక్సల్స్’ ఇంకా ఉన్నారు: మోదీ**

దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని ‘దిమాగీ నక్సల్స్’గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని అన్నారు. అయితే సాయుధ నక్సల్స్ అంతమైనా వారి భావజాలం పూర్తిగా అంతం కాలేదని పేర్కొన్నారు. మావోయిస్టు ఆలోచనా విధానం ఉన్న కొందరు సంస్థలు, వ్యవస్థల్లోకి చొరబడి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నామని మోదీ తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు నక్సలిజం దేశంలోని అనేక ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. యువత, కుటుంబాలు, భద్రతా బలగాలు ఈ హింసతో తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. తుపాకీ భయంతో ప్రజలను బందీలుగా మార్చిన పరిస్థితులు ఉండేవని, రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచేందుకు మావోయిస్టులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రస్తుతం నక్సలిజం చివరి దశలో ఉందని, పూర్తిగా నిర్మూలించే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

సాయుధ నక్సలిజంపై పోరాటంతోనే తమ పని పూర్తికాదని మోదీ స్పష్టం చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు హింస, అరాచకాన్ని ప్రోత్సహించేందుకు వివిధ మార్గాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే ఇలాంటి వారిని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా నక్సలిజం నిర్మూలనను ప్రశంసించారు. దశాబ్దాలుగా దేశానికి తీవ్ర సవాలుగా ఉన్న నక్సలిజాన్ని అంతం చేయడం గొప్ప విజయమని అన్నారు. గతంలో నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుగ వంటి కార్యక్రమాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెరగడం మార్పునకు నిదర్శనమని తెలిపారు.

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

“భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే ‘అనే నేను...’ సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం” అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

**గత పాలన విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. “గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం” అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు.

**పెట్టుబడుల వెల్లువ, ఉద్యోగాల కల్పన**

పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. “ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. తద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను నిరూపించాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుంది. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం” అని సీఎం పేర్కొన్నారు.

**వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట**

‘అన్నదాత సుఖీభవ’ కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని, వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. “లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ యూనివర్సిటీకి శ్రీకారం చుడతాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నాం. గత 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టులపై రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ఫేజ్–1ను త్వరలో ప్రారంభిస్తున్నాం. వంశధార–నాగావళి అనుసంధానం 73 శాతం పూర్తయింది. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం” అని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత**

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని సీఎం వివరించారు. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామన్నారు. మహిళా సాధికారతకు ‘స్వయం బ్రాండ్’, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నకిలీ మద్యంపై ఉక్కుపాదం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించామని, ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని స్పష్టం చేశారు. ‘ఈగల్ టాస్క్ ఫోర్స్’ ద్వారా గంజాయి, డ్రగ్స్‌ను అణిచివేస్తున్నామని తెలిపారు.

ఈ వేడుకల్లో భాగంగా ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి పతకాలను ప్రదానం చేశారు.

## లోక్ భవన్‌లో గవర్నర్ ‘ఎట్ హోం’..

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో ‘ఎట్ హోం’ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులను గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి ఇరువురూ ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గవర్నర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సైనిక అధికారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడిగా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కాకినాడలో ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ లో పాల్గొన్న అనంతరం పవన్ తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో, ఆయన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనడంలేదని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన ‘వికసిత్ భారత్’ సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. “మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు” అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. “మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి” అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్‌లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్–ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా–పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

## ఐదుగురు సైనికులు గల్లంతు

అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శుక్రవారం సాయంత్రం వేర్వేరు జిల్లాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతవగా, నలుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడమే ఈ దుర్ఘటనలకు ప్రధాన కారణం.

దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంపులో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా వచ్చిన ఆకస్మిక వరద, 5వ గ్రెనేడియర్‌కు చెందిన రెండు షెల్టర్లను ముంచెత్తింది. ఈ వరద ఉద్ధృతిలో ఏడుగురు సైనికులు కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని సిబ్బంది సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. కియోజరింగ్–బయాచింగ్ రహదారి నిర్మాణ పనుల వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ శిథిలాల కింద పలువురు చిక్కుకోగా, నలుగురు కార్మికులు మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ రెండు ఘటనల సమాచారం అందిన వెంటనే, సమీపంలోని పోస్టుల నుంచి సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ఎల్ ఐ గణేష్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** పాడేరులో జరిగిన భారత 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా ముంచంగిపుట్టు మండల విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ గణేష్ జిల్లా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు కలెక్టర్ మరియు ఎస్ ఈ చేతులు మీదుగా తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. తన కృషిని గుర్తించి అవార్డును అందించిన ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎల్ ఐ గణేష్ పేర్కొన్నారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## స్వాతంత్ర్య వేడుకల్లో సినిమా పాటలకు చిందులా?

### ఆర్.వి.నగర్ ఏపీఎఫ్‌డీసీలో వైరల్‌గా మారిన దృశ్యాలు.. అధికారుల తీరుపై విమర్శలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 15:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుని, మువ్వన్నెల జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకోవాల్సిన జాతీయ పర్వదినాన కొందరు ప్రభుత్వ సిబ్బంది వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్.వి.నగర్‌లోని ఏపీఎఫ్‌డీసీ (కాఫీ) కార్యాలయ ప్రాంగణంలో కొందరు అధికారులు, సిబ్బంది సినిమా పాటలకు నృత్యాలు చేస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. అయితే ఆర్.వి.నగర్ ఏపీఎఫ్‌డీసీ కార్యాలయంలో మాత్రం అందుకు భిన్నంగా సినిమా పాటలకు అధికారులు, సిబ్బంది చిందులు వేస్తున్న దృశ్యాలు కనిపించడంపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ పర్వదినం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు, సిబ్బంది ఇలా వ్యవహరించడం సమంజసం కాదని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. జాతీయ పండుగ ప్రాధాన్యతను విస్మరించేలా కనిపిస్తున్న ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించాలని వారు కోరుతున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ, దేశభక్తి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో ఇటువంటి వినోద కార్యక్రమాలు నిర్వహించడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ దృశ్యాలు ఏ సందర్భంలో చోటుచేసుకున్నాయి? జెండా వందనం కార్యక్రమం నిర్వహించారా? అధికారులు, సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారా? అనే అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ చేపట్టి స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ పర్వదినం సందర్భంగా చోటుచేసుకున్న ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, నిబంధనల ఉల్లంఘన జరిగితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దేశభక్తి చాటుతూ దక్షిణంలో స్వాతంత్ర్య వేడుకలు

### పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15 :**
విశాఖ దక్షిణ నియోజకవర్గంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మె ల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీతంపేటలోని జనసే న పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్త లతో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిం చుకున్నారు. అనంతరం 31వ వార్డులోని పోలీస్ బ్యారెక్స్, ఆర్టీ క్లబ్, మహిళా జూనియర్ కళాశాల, ఫిష్ మార్కెట్ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. మహిళా జూనియర్ కళాశాల లో జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు శుభాకాంక్ష లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు రూ.1 లక్ష విలువైన చెక్కును అందజేశారు.
35వ వార్డులోని దుర్గాలమ్మ ఆలయ ప్రాంగణం, జనతా బజార్‌లో జరిగిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. 39వ వార్డులోని లక్ష్మీ టాకీస్ వద్ద శ్రీమతి కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. చిన్నారులకు విద్యా సామగ్రిని అందజేశారు. 36వ వార్డులోని ప్రేమ సమా జం రోడ్ వద్ద స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే ప్రజలు స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నారని అన్నారు. అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.



ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

## చర్చిలో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



**జియ్యమవలస 15 పెన్ పవర్.** జియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడి గ్రామంలో శనివారం నాడు నూతనంగా నిర్మించిన చర్చ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ డొంక రామకృష్ణ మాట్లాడుతూ, 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, స్వతంత్ర దినోత్సవ వేడుకలు అనేది ప్రతి భారతీయుడు కుల మత భేదాలు లేకుండా జరుపుకోవాలని అప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టని అన్నారు. బ్రిటిష్ పరిపాలనలో ఎంతోమంది అమరవీరుల త్యాగఫలమే ఈ స్వతంత్ర దినోత్సవం అని ఆయన మరొక్కసారి చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్రీ రాజేంద్ర, మాజీ తుంబలి సర్పంచ్ పూడి సీతారాం, సీనియర్ నాయకులు రేవల్ల రాము, చర్చ్ పాస్టర్, మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,



**కురుపాం ఆగస్టు 15 పెన్ పవర్.** కురుపాం నియోజకవర్గ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. కురుపాంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్, కురుపాం తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని వర్తక సంఘం కార్యాలయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వర్తక సంఘం ప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పనుల మధ్యలో రెపరెపలాడిన జాతీయ జెండా



రైతన్నల దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం

**స్టాఫ్ రిపోర్టర్, చింతపల్లి, పెన్ పవర్, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంటే ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మాత్రమే కాదు.. దేశంపై ప్రేమ, జాతీయ జెండాపై గౌరవం ఉన్న ప్రతి చోటా జరుపుకోవచ్చని చాటిచెప్పారు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయతీ గందలవీధి గ్రామస్తులు. గ్రామంలో పొలం పనులు కొనసాగుతున్న సమయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాస్టర్ వంతల రాజేష్ పాల్ సమక్షంలో గ్రామ పెద్ద సీదరి సింహాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ క్షేత్రంలో బురదలోనే ఎద్దులతో పొలం పనులు సాగుతున్న నేపథ్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "పొలం పనుల్లోనూ దేశభక్తి.. మట్టిలోనూ మువ్వన్నెల గౌరవం" అన్నట్లుగా రైతులు తమ రోజువారీ వ్యవసాయ పనులకు విరామం ఇవ్వకుండా జాతీయ పర్వదినాన్ని సైతం స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు. కష్టపడి పంటలు పండించే రైతన్నల మధ్య మువ్వన్నెల జెండా రెపరెపలాడిన దృశ్యం గ్రామీణ భారతదేశంలోని దేశభక్తికి అద్దం పట్టింది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. దేశానికి అన్నం పెట్టే రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలోనే జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆదర్శప్రాయంగా నిలిచింది. ఈ దృశ్యం స్థానికులను, సామాజిక మాధ్యమాల్లో చూసిన పలువురిని ఆకట్టుకుంది. వ్యవసాయ క్షేత్రంలో జెండా ఆవిష్కరణ.. దేశభక్తి ఎక్కడైనా, ఎప్పుడైనా చాటుకోవచ్చనే సందేశాన్ని ఇచ్చింది.

## గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేనికు ప్రభుత్వం గుర్తించాలి

### పెన్ పవర్ పత్రిక కథనానికి స్పందన.

### ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం డిమాండ్

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని – లభుకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో శనివారం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన జాతీయ నాయకులతో పాటు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కూడా చరిత్రలో సముచితంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "బిర్సా ముండా, కొమరం భీం, మర్రి కామయ్య, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగాలను మనం స్మరించుకుంటున్నాం. అదే విధంగా ముంచంగిపుట్టు ప్రాంతానికి అల్లంగి పడ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని-లభు త్యాగాలను కూడా భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, సమాజంపై ఉందనీ, 1972లో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో ఆయన పేరు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి" అని తెలిపారు. అయితే ఇంతటి చారిత్రక నేపథ్యం ఉన్న గిరిజన వీరుడి పేరు, సేవలు, త్యాగాలు నేటి తరానికి తెలియకుండా మరుగునపడటం బాధాకరమని నీలకంఠం ఆవేదన వ్యక్తం చేశారు.
"స్వాతంత్ర్యం అంటే కేవలం జాతీయ జెండా ఎగురవేయడం కాదు.. ప్రతి పౌరుడికి హక్కులు, గౌరవం, సమాన అవకాశాలు అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సార్థకమవుతుందని, నేటికీ అనేక గిరిజన గ్రామాల్లో రహదారులు, వైద్యం, తాగునీరు, విద్య వంటి కనీస సౌకర్యాల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితులు మారాల్సిన అవసరం ఉందని అన్నారు.

**ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్**

మాగ క్రిసేని-లభు పేరు చిరస్థాయిగా నిలిచేలా ఆయన పేరుతో రోడ్డు గాని, కమ్యూనిటీ హాల్ గాని, గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.
ముంచంగిపుట్ట మండల కేంద్రంలో మాగ క్రిసేని-లభు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా స్మారక స్థలాన్ని అభివృద్ధి చేయాలి.
గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, అటవీ హక్కుల చట్టం తదితర గిరిజన రక్షణ చట్టాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి.
మాగ క్రిసేని-లభు వంటి మరుగునపడిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను వెలికితీసి, పాఠ్యాంశాల్లోనూ, ప్రభుత్వ రికార్డుల్లోనూ, ప్రజా స్మృతిలోనూ స్థానం కల్పించాలని ఆయన కోరారు. కాగా స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని కొరకు వార్త ప్రచురించిన పెన్ పవర్ దినపత్రికకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పద్మనాభం, ఆగస్టు 15 ( పెన్ పవర్ ):** పద్మనాభం తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దాడిశెట్టి శైలజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి శ్యామల మరియు రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ గారు చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డు స్వీకరణ



**పద్మనాభం, ఆగస్టు 15 ( పెన్ పవర్ ):** పద్మనాభం తహసీల్దార్ దాడిశెట్టి శైలజ భీమిలి ఎమ్మెల్యే గంటి శ్రీనివాసరావు చేతుల మీదుగా "బెస్ట్ తహసీల్దార్" అవార్డును స్వీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు తహసీల్దార్‌కు ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

## ఉత్తమ డిజిటల్ అసిస్టెంట్‌గా హరి పరుశురాం



**విశాఖపట్నం, ఆగస్టు 15 (పెన్ పవర్):** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ డిజిటల్ అసిస్టెంట్‌గా బెస్ట్ మెరిటోరియస్ అవార్డును హరి పరుశురాం అందుకున్నారు. విధుల పట్ల అంకితభావం, సమర్థవంతమైన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. అవార్డు అందుకున్న హరి పరుశురాంను అధికారులు, సహచరులు అభినందించారు.

## దేశం నలుమూలల. రెపరెపలాడిన జాతీయ జెండా.

సంతారి లో 80.వ స్వాతంత్ర వేడుకలు



**హుకుంపేట పెన్ పవర్ ఆగస్టు 15.** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం సంతారి సచివాలయం లో 80.వ.స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మన దేశం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులు గురించి వివరిస్తూ , ముఖ్యంగా మన మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు,గామ్.గంటం దొర,మల్లు దొర, అనేకమంది గిరిజనస్వతంత్రసమరయోధలు పాల్గొని మన్యం పితుర్ పేరుతో బ్రిటిష్ వాళ్ళని గడగడల్ ఆడించి స్వాతంత్రాన్ని తీసుకురావడం జరిగింది అని పిసా కమిటీ మండల ప్రధాన కార్యదర్శి జన్ని.వెంకటరమణ వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ గంజాయి.సుశీల, మాజీ సర్పంచ్ పాడి. అప్పలనాయుడు, పంచాయతీ సెక్రెటరీ సంతోషి, పిసా కమిటీ సభ్యులు కొర్ర సంజీవరావు,చిట్టి దొర, కూటమి నాయకులు కుడేలి.నూకరాజు, గజపతిరాజు,శెట్టి.మహేష్ జన్ని.చిన్న తల్లి,జన్ని.సత్తిబాబు, కృష్ణ, సచివాలయం సిబ్బంది అంగన్వాడి ఆశ వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విమ్స్ లో దేశభక్తి ఉత్సాహం:స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నిస్వార్థ సేవే నిజమైన దేశభక్తి, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వి మన్మధరావు**

**విశాఖ తూర్పు పెన్ పవర్, ఆగస్టు 15:** 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

విమ్స్ డైరెక్టర్ డా. వి. మన్మధ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను వివరించారు.

ఈ సందర్భంగా డా. మన్మధ రావు మాట్లాడుతూ సమరయోధుల త్యాగాల వల్లనే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర ఉందని, ముఖ్యంగా వైద్య రంగంలో పని చేస్తున్న వారు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే అసలైన దేశసేవ అని పేర్కొన్నారు. విమ్స్ ఎల్లప్పుడూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం ఎన్నో నూతన ఆవిష్కరణలకు నాంది పలికిందని, పటిష్ట విదేశాంగ విధానంతో ప్రపంచంలో ఔన్నత్యాన్ని చాటుకుంటోందని తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా.మనోజ్ కుమార్,నర్సింగ్ సూపరింటెండెంట్ సుగీత స్వర్ణలత,ఆఫీస్ సూపరింటెండెంట్ సత్యనారాయణ,ఆర్ఎంఓ డా. శిరీషతో పాటు విభాగాధిపతులు, వైద్యులు, నర్సింగ్, పరిపాలనా సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు వందనం చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవలు అందించిన సిబ్బందిని అభినందించి సత్కరించారు.ఆసుపత్రి ప్రాంగణం త్రివర్ణ పతాకాలతో కళకళలాడింది. వివిధ క్రీడలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు



## ఉత్తమ అధికారిగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న వైవి డీఎఫ్ఓ నరసింహారావు.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15.** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి ( డీఎఫ్ఓ ) ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి. టి. చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఈ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ ఉత్తమ అధికారిగా గుర్తించబడడం ఆనందంగా ఉందన్నారు. చింతపల్లి మండల సబ్ డివిజన్ పరిధిలో అటవీ సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అక్రమ రంగురాళ్ల కట్టుడికి తన వంతు కృషి చేశానన్నారు. ఈ అవార్డు సత్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. అటవీ సంరక్షణ కోసం తన శాయశక్తిగా కృషి చేస్తానని, దిగువ సిబ్బంది సహాయ సహకారాలు మరువలేనివని ఆయన అన్నారు. ఉత్తమ అధికారిగా ఎంపిక చేసినందుకు జ్యూరీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# దామనపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలోని స్వర్ణ గ్రామ సచివాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి ఆర్. లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను, దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పీసా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ, కూటమి నాయకులు దుక్కెరి



ప్రభాకర్, పల్లం నాయుడు, నాగరాజు, సచివాలయ సిబ్బంది డేరా సింహాచలం, కళ్యాణి, ఉష, సత్యనారాయణ, సీఆర్పీ బాలరాజుతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 80 వసంతాల దేశం గౌరవజెండా ఎగిరింది.

## హుకుంపేట పంచాయతీ సచివాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**హుకుంపేట పెన్ పవర్ ఆగస్టు 15.** అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ.సచివాలయలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి తమ జీవితాలను అంకితం చేసిన పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హుకుంపేట పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, హుకుంపేట ఎంపీడీవో రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పంచాయతీలో ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి ఎంపీడీవో రమాదేవి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో ఎంతో కీలకమని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీటీసీ రమా, మాజీ సర్పంచ్ పూర్ణిమ, పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, అరకు నియోజకవర్గం టీడీపీ మహిళా అధ్యక్షురాలు శిడగం.సూర్యకాంతం, పేసా కమిటీ సభ్యులు మజ్జి నాగమణి, కాసుల గోవింద్, వంతల ఈశ్వరరావు, మాజీ వార్డు సభ్యులు దళాయి లక్ష్మీనారాయణ, రేగం భాస్కరరావు, కొర్ర నాగబాబు, హుకుంపేట వైస్సార్సీపీ మండలం అధ్యక్షులు పాంగి అనిల్ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు.

# విమ్స్ ఉత్తమ ఉద్యోగికి మంత్రి చేతుల మీదుగా అవార్డు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విమ్స్ హాస్పిటల్ ఉత్తమ ఉద్యోగి సత్తిబాబు కి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. రెవెన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్ మరియు సీపీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

సేవలను గుర్తించిన విమ్స్ డైరెక్టర్,ఉన్నతాధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వర్తించేందుకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు



## చింతపల్లి ఆర్ ఐటీఐలో మూడో విడత దరఖాస్తులకు ఆహ్వానం.

ప్రిన్సిపాల్ రామ్మోహన్రావు.



**చింతపల్లి,పెన్ పవర్,ఆగస్టు 15:** చింతపల్లి ప్రభుత్వ ఐటీఐలో మిగులు సీట్ల భర్తీకి మూడో విడత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వై. రామ్మోహనరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగి, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు అదే రోజు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం ఐటీఐ కళాశాలలో హాజరు కావాలని తెలిపారు.సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులకు 20వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు.మరిన్ని వివరాల కోసం 94949 29104, 94943 77833 నంబర్లను సంప్రదించాలని సూచించారు.


## 87వ వార్డులో ఘనం గా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,ఆగస్టు 15** జీవీఎంసీ 87వ వార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం పాల్గొన్నారు. నాయకులు , ప్రజలు , పిల్లలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . వార్డులో పాత వడ్లపూడి, తిరుమలనగర్, వడ్లపూడి , అప్పికొండ ప్రాథమిక పాఠశాలలో , కణితి హై స్కూల్, రామకృష్ణ పబ్లిక్ స్కూల్, సిదార్ధ నగర్ లో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం ముఖ్య విధి అన్నారు . ప్రతిఒక్కరు వారి సిద్ధాంతాలను పాటించాలని అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు, ఆటలు పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్,బెల్లంకొండ రాజన్ రాజు,ఆనంద్ కుమార్, జనసేన వార్డు అధ్యక్షుడు శిరసపల్లి కనకరాజు, కడుపుట్ల శ్రీను ,దాలయ్య, మూర్తి సుందర్ సునీల్, సన్యాసిరావు,సార్దార్థ నగర్ అసోసియేషన్,తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాలుగొన్నారు .


# ఎందరో మహనీయుల పోరాట ఫలితమే నేడు మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ.



- మండలంలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.
- స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముక్తకంఠంతో నినదించిన పలువురు వక్తలు.

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15.** దేశ స్వాతంత్రం ఒక్కరోజులో సిద్ధించినది కాదని, ఎందరో మహనీయుల పోరాట, త్యాగాల ఫలితంతో ఈరోజు స్వేచ్ఛాయుత జీవనం సాగిస్తున్నామని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్తు కార్యాలయం, పోలీసు స్టేషన్, ఆర్ అండ్ బి ఆఫీస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, గిరిజన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ( బాలురు, బాలికలు), ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం తదితర ప్రాంతాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1957 సిపాయి తిరుగుబాటు తో ప్రారంభమైన స్వాతంత్ర సమరస్ఫూర్తి, అనంతరం దేశవ్యాప్తంగా ఎందరో మహనీయులు పోరాటాలు ఉద్యమాలు చేశారన్నారు. అతివాదులు సాయుధ పోరాటాలతో బ్రిటిష్ పాలనను గడగడలాడిస్తే, మితవాదులు శాంతియుత మార్గం ద్వారా ప్రజలను చైతన్యపరిచి స్వాతంత్ర ఉద్యమాన్ని ముందుకు నడిపించాలన్నారు. వేలాదిమంది వీరుల త్యాగాలు, నిర్బంధ జైలు జీవితాలు వంటి పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న అర్ధరాత్రి దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. మన్యంలో అల్లూరి సీతారామరాజు గిరిజనులను చైతన్యం చేసి రామ్ గంటన్నర గాం మల్లు దొర బోనంగి పండు పడాలి వంటి గిరిజనులను శిష్యులుగా చేసుకుని బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడారన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80 వ వసంతంలోకి అడుగు గిరడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ శుభ పరిణామం అన్నారు. స్వేచ్ఛను సాధించడం ఎంత గొప్ప విషయమో, దానిని కాపాడుకోవడం దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావడం అంతే ముఖ్యమని పలువురు అభిప్రాయపడ్డారు. దేశ యువత క్రమశిక్షణ దేశభక్తి సామాజిక బాధ్యతలను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాల దిశగా పయనించినప్పుడే దేశానికి సమాజానికి మంచి జరుగుతుందన్నారు. నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులు అన్నారు. మొదటగా జాతీయ గీతంతో ప్రారంభమైన కార్యక్రమం వందేమాతరం భారత్ మాతాకీ జై వంటి నినాదాలతో ప్రాంగణాలు మారు మ్రోగాయి. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ త్రివేణి హనుమంతు, ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి, సీఐ బి సింహాచలం, ఫారెస్ట్ రేంజ్ అధికారి అప్పారావు, నాయకులు ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, జల్లి సుధాకర్, హోలియా రాణి, ఎన్ ఆర్ టెక్ హబ్ నిర్వాహకులు నూనె రమేష్, చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేశెట్టి సత్యనారాయణ, పెయ్యల శ్రీను, పాంగి సురేష్ కుమార్, గుర్రం సోమరాజు, వరప్రసాద్, రీమల విద్యాసాగర్, చల్లంగి నరేష్, మద్దెల శివ, బంగారయ్య శెట్టి రమేష్, దాసరి తాతబాబు, బండారు చిట్టిబాబు, సివిఆర్ అప్పలరాజు, గబ్బాడి నాగేశ్వరరావు, జుంబు ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవం సంబరాలు




**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 15**
80 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా బిజెపి నాయకుడు జాగారపు శ్రీను ఆద్వర్యం లో గాజువాక జంక్షన్లో మహాత్మా గాంధీ కి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు . అనంతరం జాతీయ జండా గాజువాక ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ , గాజువాక బిజెపి కన్వీనర్ కర్ణం రెడ్డి నర్సింగ్ రావు , గాజువాక ట్రాఫిక్ ఎస్ఐ శాంతారావు ,రాధాకృష్ణ చేతుల మీదుగా ఫ్లాగ్ జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు . మొక్కలు నాటే కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది,జాగరపు హరిత , బాట శ్రీను , గుటూరు శంకర్ ,కృష్ణం రాజు , ములకలపల్లి ప్రకాష్ ,కరణంబాబురావు, సేనాపతి శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి, బొడ్డేపల్లి సంతోష్ కుమార్, సత్తిబాబు సివిల్ కాంట్రాక్ట,ర్రాపాక రమేష్,ఎన్ సి సి స్టూడెంట్స్,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర స్ఫూర్తితో రోడ్డు భద్రత-
# పర్యావరణ పరిరక్షణ



**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 15**
ఐ స్టాండ్ ఫర్ నేషన్ జై భారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 13 ఏళ్ల చిన్నారి గొంప సాహితి,హిమాజ పాల్గొని, బైక్‌పై కూర్చున్న ఇద్దరు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందిస్తూ వారికి మొక్కలను అందించింది.ఈ సందర్భంగా సాహితి మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎంతోమంది మహనీయులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేశారని, దేశం కోసం వారు తమ ప్రాణాలను లెక్కచేయలేదని గుర్తుచేసింది. హెల్మెట్ ధరించకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటి నిర్లక్ష్యాల కారణంగా ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.దేశం కోసం మహనీయులు ప్రాణాలు అర్పించారు.. మనం మాత్రం మన నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోవద్దు అంటూ సాహితి ప్రజలకు అవగాహన కల్పించింది. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చింది.హెల్మెట్‌తో భద్రత -- మొక్కతో పచ్చదనం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జయభారత్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదిల్,భారతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల సాధనే లక్ష్యం.

- సమసమాజ స్థాపన దిశగా యువత అడుగులు వేయాలి.
- ప్రజా సంక్షేమమే జనసేన లక్ష్యం: వంతల సుబ్బారావు.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15.** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చింతపల్లిలో జనసేన పార్టీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మాజీ సర్పంచ్ పాంగి కృష్ణారావు (వంశీ) అధ్యక్షత వహించారు. ముందుగా నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంతల సుబ్బారావు మాట్లాడుతూ,ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలమే మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా భారతం అని కొనియాడారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంటి జాతీయ నాయకులతో పాటు, సరిగ్గా ఇదే మన్యం గడ్డపై బ్రిటీష్ పాలకుల గుండెలదరగొట్టిన వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలను ఆయన గుర్తుచేశారు. ఆ సమరయోధులు కలలు గన్న సమసమాజ స్థాపన దిశగా యువత అడుగులు వేయాలని, వారి స్ఫూర్తితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఉద్బోధించారు. సరిగ్గా అదే స్ఫూర్తితో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జనసేన పనిచేస్తుందని స్పష్టం చేశారు. సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని బతికించడం, నిజమైన స్వాతంత్ర్య ఫలాలను సామాన్యుడి ముంగిటకు చేర్చడమే పవన్ కల్యాణ్ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఈ వేడుకలకు కొయ్యూరు, జీకే వీధి, చింతపల్లి మండలాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ వంతల బాబురావు, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు వంతల బుజ్జిబాబు పాల్గొన్నారు. వీరితో పాటు పార్టీ ముఖ్య నాయకులు మొట్టడం బాలరాజు, గెమ్మెలి బొజ్జన, వంతల సత్యనారాయణ, సుర్ల వీరేంద్ర, కూడ రామకృష్ణ, గాజుల శ్రీనివాస్, గుంట జిన్ను, మర్రి రాంబాబు, పాంగి శ్రీనుబాబు తదితరులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. అధిక సంఖ్యలో జనసైనికులు తరలిరావడంతో 'జై హింద్', 'వందేమాతరం', 'జోహార్ అమరవీరులకు', 'జై జనసేన' నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.

## అయిదుగురు విద్యార్థులను చదివించుటకు ముందుకు వచ్చిన పూర్ణరావు

- 3నుంచి 5వ తరగతి వరకు ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీకి హామీ.
- భాగ్యవతి సేవా సంఘం సభ్యుడు బోర్గం పూర్ణ రావు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు15.** మండలంలో గల పనసపుట్టు పంచాయతీ కడుతుల మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న ఐదుగురు పేద విద్యార్థిని విద్యార్థులకు మూడు నుంచి 5వ తరగతి వరకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ అందించి సహకరిస్తానని భాగ్యవతి సేవా సంఘం సభ్యుడు బోర్గం పూర్ణరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువులకు భరోసా కల్పిస్తూ భాగ్యవతి సేవా సంఘం ముందుకు వెళుతుందని, ఈ నేపథ్యంలోనే కడుతుల పాఠశాలకు చెందిన ఇద్దరు అనాధ పిల్లలు, ముగ్గురు పేద విద్యార్థులను 3 నుంచి 5వ తరగతి వరకు చదివించుటకు తానే పూర్తి బాధ్యత వహిస్తానని, పిల్లలకు కావలసిన నోట్ బుక్స్ పెన్నులు పెన్సిలు సార్పనర్లు జామెట్రీ బాక్స్ స్కూల్ బ్యాగులు, డ్రాయింగ్ బుక్స్, వాటర్ కలర్స్, క్రియాన్స్ కావలసిన ప్రతి విద్య సామగ్రిని అందిస్తామని హామీ ఇచ్చారు. పేద పిల్లలు విద్యలో వెనుక పడకూడదని, నేటి బాలలే రేపటి పౌరులనీ, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం వల్ల దేశానికి బలమైన పునాది ఏర్పడుతుందన్నారు. మంచిగా చదివితే దేశానికి బాధ్యతయుతమైన పౌరులుగా మారుతారన్నారు. పూర్ణ తీసుకున్న నిర్ణయం పట్ల పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి ప్రసాద్ రావు, బజ్జంగి త్రినాథ్ రావు, సమ్మారెడ్డి రాజు, పాఠశాల కమిటీ చైర్మన్ విఘ్నేష్, రాజేష్, సింహాచలం, రామానాయుడు, లోకిరం, పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో అట్టహాసంగా 80వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు.



పలువురు సిబ్బందికి అవార్డుల ప్రధానం.


**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15.** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లిలో అట్టహాసంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏడిఆర్ డి.ఆదిలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి వాతావరణ పరిస్థితులు, ప్రత్యేకమైన పంటలు వాటి యొక్క అభివృద్ధిని ప్రతి ఒక్క రైతులు శాస్త్రవేత్తలు పరిరక్షించుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం వాటి యొక్క ప్రాముఖ్యతను గిరిజన ప్రాంతంలో ఎంతో ఎక్కువగా ఉందని వివరించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో అభివృద్ధి పరిచిన వలిసెలు వాటి రకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే బయ్యపురెడ్డి, డాక్టర్ పి బాల హుస్సేన్ రెడ్డి, నియర్ శాస్త్రవేత్త బి ఎన్ సందీప్ నాయక్, శాస్త్రవేత్త పి జోగారావు, ఆఫీసు సిబ్బంది, కాంట్రాక్ట్ లేబర్, ఔట్సోర్సింగ్,టైం స్కేల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎం కుమారస్వామి ( జూనియర్ అసిస్టెంట్), ఎస్ మురళీకృష్ణ ( జూనియర్ అసిస్టెంట్), వి బలరాం ( టైం స్కేల్ ఉద్యోగి ), కే సోమలింగం ( డ్రైవర్) లకు అవార్డులను, ప్రశంసా పత్రాలను కేడిఆర్ ఆదిలక్ష్మి చేతుల మీదుగా అందించారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శికి
# మెరిటోరియస్ అవార్డు



**పద్మనాభం, ఆగస్టు 15 (పెన్ పవర్):** ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా నేరెళ్లవలస పంచాయతీ కార్యదర్శి ఎన్. నరసింహమూర్తి మెరిటోరియస్ అవార్డును అందుకున్నారు. పద్మనాభం ఎంపీడీవో, ఎంపీపీ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి ఉత్తమ సేవలు అందించినందుకు ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా నరసింహమూర్తిని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## జీకే వీధి మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సముపార్జన వెనుక ఉన్న త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, స్వాతంత్ర్య భారతదేశాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని పేర్కొన్నారు.ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బోయిన కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు జెండా ఆవిష్కరించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ మోహిని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని దేశాభివృద్ధి, ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# వార్డ్ లో జాతీయ జెండాలు పంపిణి



**కూర్మన్న పాలెం :పెన్ పవర్ ,ఆగస్టు 15** :జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి ప్రధాన రోడ్డులో టీడీపీ తెలుగు యువత ఆధ్వర్యంలో స్వాత్రంత్ర దినోత్సవం సందర్బంగా జాతీయ జెండాలు మరియు బ్యాడ్జిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ గాజువాక నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు ఎం. గణపతి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జెండా పండుగ ప్రతి ఒక్కరు చేసుకోవాలనే ఆలోచన తో పంపిణి చేయటం అభినందనియమని అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు మాటూరి రాము, తెలుగు యువత వార్డు అధ్యక్షుడు కర్రి కృష్ణ, ఐటీడీపి అధ్యక్షుడు గోకాడ భాస్కర్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు సంద్రన రాజేష్, మరియు బీజేపీ సీనియర్ నాయకులు బోండా ఎల్లజీ,జనసేన నాయకులు కర్రి దినేష్ విహార్,నాగేష్, అప్పలరాజు,కర్రి నూకరాజు, సిరసపల్లి రాము,సురేష్, మోహన్, భాను, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## 65 వార్డ్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 15** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 65వ వార్డులో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వార్డ్ అధ్యక్షుడు రట్టి వాసు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొన్నారు . అనంతరం కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి ,సంక్షేమ ఫలాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు . సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని టిడిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు . కార్యక్రమంలో వార్డ్ ఉపాధ్యక్షుడు పాటిబండ్ల శివ, మహిళ కార్యదర్శులు కోరుకొండమంగ, కోటి శ్రీలక్ష్మి, జయంతి చౌదరి, ఎల్లమ సంఘ అధ్యక్షుడు నక్క భాస్కరరావు. వార్డ్ ఐ టి డి పి అధ్యక్షుడు రట్టి సంతోష్, గోకిని జయ, పెమ్మి పద్మ, ఎర్రబాల సంధ్య, పోతుబత్తుల రాధా, బూత్ ఏజెంట్ ఎల్వి రమణ, రామకృష్ణ,ముర్రి కోటేశ్వరరావు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా తహసీల్దార్ హెచ్. అన్నాజీరావుకు అవార్డు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల తహసీల్దార్ హెచ్. అన్నాజీరావుకు ఉత్తమ అధికారిగా అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరులో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఆయనకు అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అవార్డు ప్రదాన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఐపీఎస్ తదితరులు పాల్గొన్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి తహసీల్దార్ అన్నాజీరావును ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనలో మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న తహసీల్దార్ హెచ్. అన్నాజీరావును తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, సహోద్యోగులు, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు అభినందించారు.?

## జాతీయ జెండాను ఎగురవేసిన రఫీ

**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 15**




కణి తి రోడ్లో ఫ్రెండ్స్ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు . ముఖ్య అతిథులుగా 66 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ , మాజీ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ ,వార్డ్ అధ్యక్షులు గోమాడ వాసు క్లస్టర్ ఇంచార్జ్ , 66 వార్డు తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు అన్సర్ వల్లి, తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటకోట పవన్ కుమార్ ,నంబాల రమణ, గణేష్ రెడ్డి, స్థానిక నాయకులు వేణు ,సత్యనారాయణ, అల్లు లక్ష్మణ్ శివ, అనుసరవల్లి మరియు ఫ్రెండ్స్ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు డ్రైవర్స్ వ్యాపారస్తులు తదితరులు పాలుగొన్నారు .

## ఎకడమిక్ ఇనస్త్రక్టర్స్ పోస్టుల నియామక నోటిఫికేషన్ విడుదల. ఎంఈఓ బాబురావు పడాల్

**జి.మాడుగుల పెన్ పవర్ ఆగస్ట్(15 )**అల్లూరు జిల్లాలోని ఎకడమిక్ ఇనస్త్రక్టర్స్ పోస్టుల నియామకము కొరకు ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని. జిల్లా విద్యాశాఖ అధికారి వారి యొక్క ఆదేశాలు మేరకు జి మాడుగుల మండలంలో ఆరు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు 52. అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ పోస్టులు మంజూరు అయిందని మండల విద్యాశాఖ అధికారులు. చిట్టాపూలి బాబురావు పడల్ . ఖ.రమణమూర్తి తెలిపారు. మండలంలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు. ప్రస్తుతం ఖాళీలు లేవని. ఎస్జిటి పోస్టులకు ఉన్నాయన్నారు. ఎస్ జి టి పోస్టులకు. గౌరవ వేతనంగా 10,000 రూపాయలు. మరియు స్కూల్ అసిస్టెంట్లకు 12.500. రూపాయలు. ప్రభుత్వం గౌరవ వేతనంగా ఇవ్వనున్నట్లు తెలియజేశారు..

ఈ పోస్టులకు ఆ పాఠశాల గ్రామంలోని అర్హత కలిగిన అభ్యర్థులకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యావంతులు. అభ్యర్థులు. ఈనెల 16వ తారీకు నుండి 19వ తారీకు వరకు జి మాడుగుల మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పోస్టులకు అభ్యర్థులు. ఇంటర్. డిగ్రీ. డైట్. బీఈడీ.టెట్. అర్హతలు కలిగి ఉండాలన్నారు. 52 పాఠశాలల ఖాళీల వివరాలు మండల విద్యాశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉందని మరిన్ని వివరాలకు. మండలవిద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని. ఒక ప్రకటనలో తెలియజేశారు.

## డేరాల కేజీబీవీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం డేరాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి. విజయకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థినులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి. విజయకుమారి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాలను విద్యార్థినులు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, దేశ సమగ్రత, ఐక్యతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినులు దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పి. అప్పలమ్మ, ఎస్. పెద్దమ్మి, ఎం. పార్వతమ్మ, బి. లక్ష్మి, ఎం. ఉష, టి. శివప్రియ, టి. పద్మావత, జి.ఎం.ఎం. రమ్య, ఈ. లక్ష్మి, ఎస్. శ్రీదేవి, బి. అనిత, బి. సత్యవతి, జి. పావని, కే. అరుణ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.కేజీబీవీ ఆవరణలో జాతీయ జెండా రెపరెపల మధ్య విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది దేశభక్తి ఉత్సాహంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సేవా స్ఫూర్తి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పతాకావిష్కరణ చేసిన కేజీహెచ్ ఉద్యోగ సంఘ మాజీ అధ్యక్షులు శెట్టి రాజబాబు**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఆగస్టు 15:**80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పదవ వార్డ్ రవీంద్ర నగర్ చివరి బస్ స్టాప్ వద్ద గల సేవస్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు. అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కేజీహెచ్ మాజీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు శెట్టి రాజబాబు. ముఖ్యఅతిథిగా పాల్గొని పతాకవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సేవాస్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన అల్పాహారం కార్యక్రమం లో పాల్గొన్న వారికి అందజేశారు.

## వైసీపీ కార్యాలయం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 15** జీవీఎంసీ 72వ వార్డు వైసిపి కార్యాలయం లో వార్డ్ ఇన్చార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛ , దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలి, బ్రిటీషర్లను దేశం నుంచి పారిపోయేలా చేసిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఆగస్టు 15వ తేదీన జాతీయ జెండా ఎగరవేసి దేశ ప్రజలందరూ పండగలా జరుపుకుంటారని , జాతీయ గీతం,వందేమాతరం బంకించంద్ర చటర్జీ కంపోజ్ చేసి కూడా 150 సంవత్సరాలు అయిందన్నారు . కార్యక్రమంలో రమణారెడ్డి, సత్యనారాయణ, దేవుడు, మధుసూదన్ రెడ్డి, గోవింద్, డేవిడ్, రామిరెడ్డి, శ్రీరాములు, దుర్గారావు, పూడి శాంతి, జానకమ్మ, మధు, సాయి, రాజు, మురళి, ఈశ్వరరావు, వెంకటేశ్వరరాజు, వసంత, నిర్మల, విజయ, రామారావు, రామునాయుడు, అప్పన్న, దొరబాబు, ఎస్ కే ఎమ్ ఎల్, సాయిరాం, కార్తీక్, కృష్ణ, కిరణ్, తిరుపతి, వీరభద్ర, సమీర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా వలె టిడిపి పార్టీ జెండారెపరెపలాడాలి...!

- శరబన్నపాలెంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జండా ఆవిష్కరణ
- పాడేరు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ "గిడ్డి ఈశ్వరి"



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15:**స్వతంత్ర సిద్ధించిన రోజు జాతీయ జెండా గగనతలానికి ఎగిరినట్లే పాడేరు నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. శనివారం కొయ్యూరు మండలం శరబన్న పాలెం సచివాలయం వద్ద ఆగస్టు 15 సందర్భంగా జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన ప్రాణ త్యాగాల గురించి వివరించారు. వికసిత్ భారతం లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తూ సంక్షేమం అభివృద్ధి సమపాళ్లల్లో అందిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ...వెలగల పాలెం పంచాయతీ పరిధిలోగల చల్లాయి నుండి దద్దుగుల మీదుగా శరమండవరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఐదు కోట్ల 60 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుండి మారుమూల గిరిజన ప్రాంతాలకు కోట్లాది రూపాయలతో పక్కా రోడ్లు నిర్మిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా దద్దుగుల, శరమండ గ్రామస్తులు గిడ్డి ఈశ్వరికి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి డైరెక్టర్ బోర్రా నాగరాజు, పాడేరు మాజీ ఎంపీపీ బొర్రా విజయ రాణి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు, క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి, గాం రమాదేవి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సంపరి శివకుమార్, కిరణ్ మాస్టర్, వరలక్ష్మి, సింహాచలం, బాలకృష్ణ, బూత్ కన్వీనర్ జంపా వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి సి. హెచ్. రాజు, పీసా కమిటీ అధ్యక్షుడు సోముల శేఖర్ మాజీ సర్పంచ్ సంపరి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మండల ఎంపీడీవో కే ధర్మారావు.
- ఐసిడిఎస్ సిడిపిఓ యు విమల కుమారి.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.**మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో కే ధర్మారావు ఆధ్వర్యంలో, ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ యు విమల కుమారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల త్యాగఫలం మన్నారు. సాయుధ పోరాటాల ద్వారా బ్రిటిష్ వారిని ఎదిరించి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, దేశంలో శాంతి, సమానత్వం మూల స్తంభాలన్నారు. కార్యక్రమానికి ముందు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి, సిఆర్పి అనిల్ కుమార్, వివిధ పార్టీల నాయకులు పాంగి శాస్త్రి బాబు, వెంగడ నీలకంఠం, బలరం, స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని వారసుడు కిరసాని జినబంధు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీనియర్ అసిస్టెంట్ మత్తయ్య, బ్లాక్ కోఆర్డినేటర్ వీ సురేష్, ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న సూపర్వైజర్స్ ఎస్ రాజేశ్వరి, ఎస్ కొండమ్మ, సిహెచ్ వరహాలమ్మ, సిహెచ్ వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో వాడ ,వాడ ల జెండా పండుగ



**గాజువాక:పెన్ పవర్ ,ఆగస్టు 15** 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గాజువాక బీసీ రోడ్డులో గల దారు ఉలూమ్ ఇషాకియా నూరియా మదర్సానందు మదర్సాలో చదువుతున్న విద్యార్థులు మరియు దారుల్ ఉలూమ్ ఇషాకియా నూరియా ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు కలిసి నిర్వహించిన జాతీయ జెండా పండుగను జాతీయ పతాక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ మరియు దారుల్ ఉలూమ్ ఇషాకియా నూరియా కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగినది క్రీడారంగంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమొంటో ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమం మదర్సా ప్రిన్సిపాల్ ముక్తి ఎండి జాఫర్ అలీ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మదర్సా సెక్రెటరీ రాయిస్ జాయింట్ సెక్రెటరీ జాంగిర్ అష్రఫ్ రిజ్వాన్ ఏకే జిలాని అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు మదరసా సిబ్బంది స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# విజ్ఞాన్ కళాశాల లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,ఆగస్టు15 విజ్ఞాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో వీఐఐటీ క్రికెట్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. ఫిజికల్ డైరెక్టర్లు, స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ , ఎన్ఎస్ఎస్ యూనిట్, వీఎస్సీపీఎస్, వీ.ఐ.పీ.టీ మరియు వీఐఐటీ విభాగాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా థీమ్తో, వందే మాతరం స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ వేడుకలను నిర్వహించారు.విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు అతిథుల సమక్షంలో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ గీతం, జాతీయ పతాకావిష్కరణ మరియు జాతీయ గీతాలాపన నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం సాగింది. వీఎస్సీపీఎస్, వీ.ఐ.పీ.టీ మరియు వీఐఐటీ విద్యార్థులతో పాటు ఎస్ఏసీ, ఎన్ఎస్ఎస్, డబ్ల్యూ.ఈ.పీ.సీ, సీసీఎంసీ మరియు అంతర్జాతీయ విద్యార్థులు పాల్గొన్న రంగురంగుల మార్చ్పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా డా. జె. సుధాకర్, ప్రిన్సిపాల్, విజ్ఞాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వాతంత్రం తో పాటు బాధ్యత కూడా ఉంటుందన్నారు . విద్యార్థులు ఐక్యత, క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి వంటి విలువలను పాటిస్తూ తమ జ్ఞానం, నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను సమాజం, దేశ అభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు.

శ్రీమతి మాధవి, విజ్ఞాన్ స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్, దువ్వాడ, మరియు శ్రీ చ. శివ రామకృష్ణ, డీన్ -- స్టూడెంట్ అఫైర్స్, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశభక్తి, ఐక్యత, క్రమశిక్షణ మరియు సామాజిక బాధ్యత ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి సానుకూలంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

డా. ఎన్. శ్రీకాంత్, సీఈఓ; డా. వి. మధుసూదనరావు, రెక్టర్, వీఐఐటీ; మరియు డా. శ్రీనివాసరావు యార్గుంట్ల, ప్రిన్సిపాల్, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేడుకలను విజయవంతంగా




నిర్వహించిన యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యా ప్రతిభతో పాటు క్రమశిక్షణ, ఆవిష్కరణ మరియు బాధ్యతాయుత పౌరసత్వం పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

వేడుకల్లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరిస్తూ ప్రేరణాత్మక ప్రసంగాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు స్వాతంత్ర్యం, జాతీయ సమైక్యత మరియు బాధ్యతాయుత పౌరసత్వంపై ప్రసంగాలు చేశారు. వివిధ పోటీల విజేతలు, విద్యా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు క్రీడా విజేతలకు ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు.

విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, దేశభక్తి గీతాలు, స్కిట్లు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత మరియు దేశభక్తి భావాలను ప్రతిబింబించిన ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని, ప్రాంగణంలో జాతీయ గర్వం మరియు ఉత్సాహాన్ని నింపాయి.

వేడుకలు దేశభక్తి, ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యతలను విద్యార్థుల్లో పెంపొందించడంలో విజ్ఞాన్ సంస్థల నిబద్ధతను చాటిచెప్పాయి. బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి దేశ ప్రగతికి తమ వంతు సహకారం అందించేలా విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.




**డుంబ్రిగూడ, పెన్ పవర్,ఆగస్టు,15** మండలంలో 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయంలో, పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బి ఈశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో జెడ్పిటిసి సిహెచ్ జానకమ్మ,తాసిల్దార్ కోట శంకర్రావు, సచివాలయంలో ఎంపీటీసీ ఎం గీత జాతీయ జెండాల ఆవిష్కరించగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఎం సింహాద్రి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్ జాతీయజెండలను ఆవిష్కరించారు. దీంతోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కేజీబీవీ పాఠశాలలో, కించమండ , కిల్లోగూడ పాఠశాలల్లో ఆ పాఠశాలల విజయ కమిటీ చైర్మన్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల మఠం భీమవరం లో త్రివర్ణ ప్రతాకం రెపరెపలు...!




**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15:** బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న మండలంలోని అతిమారుమూల నున్న మఠం భీమవరంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఈ పంచాయతీలో గతంలోమావోయిస్టు ప్రాబల్య ప్రాంతం కావడంతో బ్లాక్ డే గా ప్రకటించేవారు, అయితే మునుపు ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్వర్ణ గ్రామంలో ఘనంగా నిర్వహించారు దీనితో సూపర్ లకు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభ రాజుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసా అధ్యక్షులు సిరి బాల శాంతరాజు, సిరి బాల బుజ్జి బాబు, పలువురు గ్రామస్తులు పాల్గొని మునుపెన్నడూ లేని విధంగా త్రివర్ణ పతాకాన్ని మఠం భీమవరంలో ఎగరవేశారు.

## ఘనంగా అని శెట్టి సత్యవతి ప్రధమ వర్ధంతి...!


**వర్ధంతి సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ**

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15 :** టిడిపి సీనియర్ నేత అనిశెట్టి చిరంజీవి మాతృమూర్తికి నివాళులు అర్పించిన ప్రముఖులు. శనివారం కొయ్యూరులో అని శెట్టి చిరంజీవి మాతృమూర్తి సత్యవతి ప్రధమ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, టిడిపి మండల ప్రెసిడెంట్ కాకూరి చంద్రరావు, మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు, మేడి బోయిన చిన్న, దుచ్చరి చిట్టిబాబు, గోవిందు, శ్రీరాములు, వర్తక సంగం సభ్యులు, అలాగే పార్టీలకు అతీతంగా పలువురు వ్యక్తులు వచ్చి సత్యవతికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యనారాయణ, సత్యవతి కుమారులు వీరబాబు,



చిరంజీవి, శ్రీమతి శ్రీలక్ష్మి , నాగేశ్వరరావు తో పాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎందరో త్యాగమూర్తుల ఫలితమే భారత దేశ స్వతంత్రం




ఎంపీపీ బడుగు రమేష్ బాబు

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15:**ఎందరో ప్రాణ త్యాగాలతో భారతదేశ స్వతంత్రం సిద్ధించిందని ఎంపీపీ బడుగు రమేష్ బాబు తెలిపారు. శనివారం మండలంలో ప్రభుత్వ కార్యాలయంలోని, ఆశ్రమ పాఠశాలలు 80 స్వతంత్ర దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు జెండా ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ... స్వతంత్ర సమరయోధుల త్యాగ భారతదేశ స్వతంత్రం కోసం ఎన్నో దశబ్దాల పాటు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో యానాది మంది దేశభక్తులు తమ జీవితాలను ప్రాణాలు త్యాగం చేశారని తెలిపారు. అనేకమంది జైలుకు వెళ్లి లాఠీ దెబ్బలు భరించారని అలాగే అనిచివేతను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఎందరో తమ ప్రాణాలు సైతం దేశం కోసం అర్పించారన్నారు. మహాత్మా గాంధీ అహింస సత్యాగ్రహం మార్గంలో ప్రజలను యాగం చేసి స్వతంత్ర ఉద్యమాన్ని బలపరిచారని గుర్తు చేశాడు. భగత్ సింగ్ వంటి మహావీరుడు దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా స్వతంత్ర పోరాటానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చారని అన్నారు అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా రంప స్వతంత్ర ఉద్యమానికి వీర మరణం పొందారని అన్నారు. అలాగే రాణి లక్ష్మీబాయి, బిరస ముండ, కొమరం భీమ్, ప్రకాశం పంతులు పొట్టి శ్రీరాములు స్వతంత్ర పోరాటంలో వారితో పాటు అనేకమంది అమరులయ్యారని అన్నారు వారు త్యాగ ఫలితమే నేడు మనకు స్వతంత్రం సిద్ధించిందని తెలిపారు. పి. మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్ సంధ్య జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చింతలపూడి పాఠశాలలో చిన్నారులు ఆలపించిన గీతాలు, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, అలాగే వివిధ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయంలో కూడా 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## విద్యతోనే ఉన్నత లక్ష్యాలు సాధించాలి...!

- గత ఏడాది టెన్త్ టాపర్లకు నగదు బహుమతి పంపిణీ
- రామనాపల్లి ఎంపీటీసీ "ఇరవాడ సత్యవేణి"

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15:** విద్యతోనే ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని రావణా పల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి అన్నారు. మండలంలో వైన్. యన్. బాలికల ఆశ్రమ పాఠశాలలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో పాఠశాల నుండి అత్యధిక మార్కులుతో ప్రథమ స్థానం సాధించిన ములపర్తి పూజిత కు ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి 2000 బహుమతిగా అందజేశారు. అదేవిధంగా ద్వితీయ స్థానం సాధించిన సెగ్గే గాయత్రి కి బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు కానిస్టేబుల్ సంతోష్ కుమార్ ఎస్ నాగరాజు ఏఈ లోవరాజు. మాస్టర్ కొటారి సోమయ్య 2000 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న వయసు నుండి విద్యపై మక్కువతో చదివి తల్లిదండ్రులుకు పాఠశాలకు మంచి గుర్తుకు తెచ్చే విధంగా ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని కోరారు



ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరువాడ దేవుడు. చింతపల్లి మండలం ఎర్రబొమ్మల పంచాయతీ ఎంపీటీసీ సెగ్గే సత్తిబాబు. గిరిజన సమైక్య మండల కార్యదర్శి పోట్టుకూరు దార మల్లేష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఉత్తమ అధికారిగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కళ్యాణ్‌బాబుకు అవార్డు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈగా విధులు నిర్వహిస్తూ, రింతాడ, సంకాడ, దామనాపల్లి పంచాయతీల ప్రత్యేక అధికారిగా సేవలందిస్తున్న కళ్యాణ్‌బాబుకు ఉత్తమ అధికారిగా అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాడేరులో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఆయనకు అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఐపీఎస్ తదితరులు పాల్గొన్నారు.విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి కళ్యాణ్‌బాబును ఉత్తమ అధికారిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న కళ్యాణ్‌బాబు మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న కళ్యాణ్‌బాబును ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. అలాగే సంకాడ, దామనాపల్లి, రింతాడ పంచాయతీల ప్రజలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## 86వ వార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,ఆగస్టు 15 :**భారత దేశం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గాజువాక 86 వ వార్డు పరిధిలో పలు స్కూళ్లలో స్థానిక వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నల్లూరు మాట్లాడుతూ అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్యం అని అన్నారు . నేడు భారత్ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ముందుకు సాగుతోందని,2047 నాటికి వికసిత భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో మన దేశం ముందుకు వెళుతుందన్నారు . చిన్న వయసులో నుండే పిల్లలకు దేశభక్తిని పెంపొందించాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో వార్డు క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్,జనసేన నాయకులు కాద శ్రీను,నాయకులు గోవింద్ ప్రధాన్,లోవరాజు, త్రినాథ్, రాజు, చలపతి కుమార్, వీరభద్రరావు, సన్యాసిరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జెండా ఎగురవేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్



**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఆగస్టు 15:** ద్వారక సబ్ డివిజన్ ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సీఐ శ్రీనివాస్ పతాకావిష్కరణ చేసారు.ఎస్ ఐ వరహాల నాయుడు.స్టేషన్ సిబ్బంది తోటగరువు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను సి ఐ వారిని అభినందించి స్వీట్స్ అందజేశారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న వ్యవసాయశాఖాధికారి మురళీకృష్ణ

**80వ స్వాతంత్ర్యపు వేడుకల్లో జిల్లా కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా అందుకున్న అవార్డు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవము పురస్కరించుకుని అల్లూరి జిల్లా కలెక్టర్ టి నిశాంతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ముంచంగిపుట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి గిరడ మురళి కృష్ణ అందుకున్నారు. మురళికృష్ణ మండల వ్యవసాయ శాఖ అధికారిగా 23 పంచాయతీల పరిధిలో వ్యవసాయ శాఖపై ఆయన చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించి, అల్లూరి జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా ఉత్తమ అవార్డును అందించారు. మురళి కృష్ణకు మండల అధికారులు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు ప్రధాన కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 15 పెన్ పవర్.** మండలంలో గల దుండుఖల్లు పంచాయతీ కిల్లిగూడ గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఉపాధ్యక్షులు మండంగి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో శనివారం నాడు 80వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ మేరకు ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామాల్లో గ్రామ ప్రజలతో జరుపుకోవడం చాలా సంతోషకరమని,లోవముఠా ప్రాంతాలలో స్వతంత్ర దినోత్సవం గురించి చాలామంది గిరిశిఖర ప్రాంతాల గిరిజన ప్రజలకు స్వతంత్రం గురించి తెలియని పరిస్థితి ఉంది. అటువంటి గ్రామాలకు వెళ్లి స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకొని గిరిజన ప్రజలకు స్వతంత్రం గురించి అవగాహన కల్పించాలి అన్నారు,స్వతంత్ర దినోత్సవ ప్రాధాన్యత గురించి కిల్లిగూడ గ్రామస్తులకు అవగాహన కల్పించామని,గత రెండు వందల సంవత్సరాల క్రితం మన భారతదేశానికి బ్రిటిష్ వాళ్ళు వ్యాపారం పేరుతో మనదేశంలో అడుగుపెట్టి మనకున్నటువంటి సర్వసంపదను దోచుకుని మన భారతీయులను బానిసగా చేసి వెట్టిచాకరి చేయించుకున్నారని ఎదురు తిరిగిన వారిని పోరాడిన వారిని హింసించే వారిని అన్నారు,ఎంతోమంది త్యాగమూర్తుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర దినోత్సవం అని ఆయన అన్నారు, లు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సహాయ కార్యదర్శి పువ్వల తిరుపతిరావు,గిరిజన నాయకులు ఎం గంగరాజు,గ్రామ పెద్దలు ప్రసాదు గోపాలరావు మరియు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకమహాలక్ష్మి ఆలయంలో స్వాతంత్ర్య వేడుకలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15 :**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భం గా దేవస్థానం కార్యాలయంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కందుల నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వేచ్ఛను అందించారని గుర్తుచేశారు. వారి త్యాగాల ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ధర్మకర్తలు సి.హెచ్. మంజుల, ఎం. నాగసుధ, టీ. వేణికుమా రి, డి. శ్రీకాంత్, సహాయ కార్యనిర్వహణాధికారి కే. రాజేంద్ర, పర్యవేక్షకులు ఎం.వి. రమణ, అనురాధ, వేదపండి తులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రతి శనివారం అమ్మవారికి నిర్వహించే తులసీదళార్చనను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అలాగే శ్రావణమాసం సందర్భం గా ప్రతిరోజూ ఉదయం నిర్వహిస్తున్న శ్రావణ లక్ష్మీ పూజల్లో భాగంగా శనివారం 12 మంది ఉభయదాతలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండాకు వందనం.



కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విశాఖపట్నం కలెక్టరేట్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.కలెక్టరేట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆర్డీవో దిలీప్ చక్రవర్తి గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఎస్‌డీసీ మధుసూదన్ రావు, డీఎస్‌వో భాస్కరరావు, ఏవో బీవీ రాణి, సెక్షన్ సూపరింటెండెంట్లు శ్యామ్, ఆనంద్, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.క్యాంపు కార్యాలయం, ఆఫీసర్స్ క్లబ్‌లోనూ వేడుకలు

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం, ఆఫీసర్స్ క్లబ్‌లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టును పరామర్శించిన పాముల పుష్ప శ్రీవాణి.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 15 పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురంకు చెందిన సీనియర్ రిపోర్టర్ బేతా.కుమారస్వామి ను శనివారం నాడు వైఎస్ఆర్సిపి,మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి పరామర్శించారు. బేత కుమార్,స్వామి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బేతా కుమారస్వామి,జర్నలిజంలో ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ ఎన్నో సేవలు చేశారని అటువంటి వ్యక్తి అనారోగ్యం బారిన పడడం చాలా బాధాకరమని, అటువంటి వ్యక్తి త్వరగా కోలుకోవాలని,ఆకాంక్షిస్తూ,కుమార్ స్వామి



కుటుంబాన్నికి ధైర్యం చెప్పిన మాజీ ఉపముఖ్యమంత్రి పాములు పుష్ప శ్రీవాణి,ఆమె వెంట మాజీ ఎంపీపీ లు,ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మండల నాయకులు పాల్గొన్నారు.

## నూతన విమానాశ్రయానికి చౌకైన ఎలక్ట్రిక్ బస్సు సేవలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15:** విశాఖ జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి నూతనంగా అందుబాటులోకి వచ్చిన రెండు ఎలక్ట్రిక్ బస్సులను రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా అధికారులు, పోలీసు శాఖ, ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.విమానాశ్రయానికి ఎలక్ట్రిక్ బస్సులను త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చి నందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఏపీఎస్ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. గత ఏడాది ఆగస్టు 15న విశాఖ జిల్లాలో శక్తి పథకాన్ని ప్రారంభించామని, ఇప్పటి వరకు జిల్లాలో సుమారు రూ.230 కోట్ల విలువైన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలకు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా ప్రయాణికులు విశాఖ జిల్లాలో ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రీజినల్ మేనేజర్ బి. అప్పలనాయుడుతో పాటు ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

విమానాశ్రయానికి 20 ఎలక్ట్రిక్ బస్సులు

ప్రయాణికుల సౌకర్యార్థం అల్లూరి సీతారామరాజు అంత ర్జాతీయ విమానాశ్రయానికి మొత్తం 20 ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో 10 బస్సులు గాజువాక నుంచి ఎన్ఏడీ--మద్దిలపాలెం హైవే మీదుగా, మరో 10 బస్సులు సంధ్య థియేటర్, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ఐటీ పార్క్ తదితర ప్రాంతాల మీదుగా విమానాశ్రయానికి రాకపోక లు సాగిస్తాయని వివరించారు. గాజువాక, విమానాశ్రయం నుంచి ప్రతి గంటకు బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి విమానాశ్రయానికి రూ.300, గాజువాక నుంచి రూ.400 చార్జీగా నిర్ణయించినట్లు అధికారులు వెల్లడిం చారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకో వాలని మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ శ్రీభరత్ కోరారు.

అధికారులతో కలిసి బస్సులో ప్రయాణం

బస్సుల ప్రారంభం అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ శ్రీభరత్, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, రెవెన్యూ, పోలీసు, ఆర్టీసీ అధికారులు ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణిం చారు. పోలీస్ గ్రౌండ్స్ నుంచి ఆర్కే బీచ్ వరకు బస్సు ప్రయాణం నిర్వహించారు. పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులు విశాఖ నగర ప్రజలతో పాటు విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, చౌకైన ప్రజా రవాణా సేవలను అందించనున్నాయని అధికారులు తెలిపారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జర్రెల గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌తో కలిసి ప్రధానోపాధ్యాయులు కే. సింహాచలం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ లోవాకుమారి పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను నెరవేర్చేందుకు విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ విద్యార్థులు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. వర్షంలో తడుస్తూనే జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు వందనం చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గసాడి పద్మనాభం, కోటి భద్రం, పడాల్ రమేష్‌బాబు, విజయ్‌కుమార్, శేఖర్, జ్యోతి, తాతాజీ, వేణుబాబు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది.

## శారద నికేతన్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


- శారద నికేతన్ ప్రిన్సిపాల్ చెందా మత్స్యరాజు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** మండల కేంద్రంలోని స్థానిక శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మత్స్యరాజు మాట్లాడుతూ.. ఆగస్టు 15 యొక్క ముఖ్య ఘటాల గూర్చి పిల్లలకు వివరించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన యోధులను స్మరించుకున్నారు. విద్యార్థులు తమదైన శైలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఉత్సవ బరితంగా కార్యక్రమాలు చేపట్టారు. వీటిని తిలకించిన పేరెంట్స్ ఆనందంగా కొనియాడారు. ఆటలు, పాటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు పేరెంట్స్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఎస్ దొన్ను, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జి.మాడుగులలో ఘనంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**జి.మాడుగుల పెన్ పవర్ ఆగస్ట్(15)** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. జి.మాడుగుల పోలీస్‌స్టేషన్‌లో సీఐ లక్ష్మణరావు, ఎస్సై సాయిరాం పడాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అప్పలరాజు, ఎంపీడీవో డేవిడ్‌రాజు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, జీసీసీలో బ్రాంచ్ మేనేజర్ బాబురావు, వెలుగు ఏపీఎం భద్రరావు జెండా ఆవిష్కరించారు. సచివాలయంలో ఎమ్మార్వో రాజకుమార్ జెండా ఎగరవేశారు.

స్థానిక జి.మాడుగుల గెమ్మెలి పీహెచ్‌సీలో వైద్యులు కిషోర్, ఇందిర, చంద్ర ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలు, డ్రైవర్లు జాతీయ జెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com